

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 30- 04 - 2025

4 పేజీలు




# ముఖ్యమంత్రి హామీ నెరవేరిన వేళ



బంగారు కుటుంబంలో ఆనంద హేళ

ముప్పాళ్ల వేదికగా పీ4 కార్యాచరణలో తొలి అడుగు



నందిగామ రూరల్ ఏప్రిల్ 29 మనం బ్యూరో ఈ నెల 5న బాబు జగ్జీవన్‌రాం జయంతి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు ప్రతిరూపమైన పీ4 మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యరూపం దాల్చగా నేడు ముప్పాళ్లలో మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలకు సహాయం అందించడంతో ఆచరణలోకి వచ్చింది.పీ4 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్‌టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్ల గ్రామంలో పర్యటిస్తూ బంగారు కుటుంబం అయిన వెంకటరావమ్మ ఇంటికివెళ్లి వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించి, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి వెతలు విన్న ముఖ్యమంత్రి పీ4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలం, ఇంటిని మంజూరు చేస్తామని అదేవిధంగా ఆటో, కుట్టు మిషన్ ఇప్పించడంతో పాటు పిల్లలను ఉన్నత చదువులు చదివించి పేదరికం నుంచి బయటపడే వరకు మార్గదర్శులు తోడుంటారని హామీ ఇచ్చారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశను పిలిచి వెంటనే ఇళ్ల స్థలం, ఇంటి మంజూరుకు చర్యలు తీసుకోవాలని, బంగారు కుటుంబానికి మార్గదర్శి తోడయ్యేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, స్థానిక ఆర్‌డీవో కె.బాలకృష్ణతో కలిసి మూడు సెంట్ల ఇంటి స్థలం మంజూరు పత్రాన్ని, ఆటోను, కుట్టుమిషన్‌ను అందించేందుకు స్వయంగా కొండ్రు వెంకటరావమ్మ ఇంటికి వెళ్లారు. ఏమ్మా బాగున్నావా? కుటుంబ సభ్యులు ఎలా ఉన్నారు? అంటూ వెంకటరావమ్మను యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, మీ ఇంటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు వచ్చినప్పుడు మీరు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఏమేమి కావాలని అడిగారు? దీనికి వెంకటరావమ్మ స్పందిస్తూ మాది ఉమ్మడి కుటుంబం, అందరం కలిసి ఈ చిన్న రేకుల షెడ్డులో నివాసముంటూ ఇబ్బందులుపడుతున్నామని ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయమని, అదేవిధంగా కూలీనాలీ చేసుకొని బతుకుతున్న మాకు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు ఆటో, కుట్టుమిషన్ ఇప్పించాలని కోరినట్లు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు మూడు సెంట్ల ఇంటి స్థల మంజూరు ధ్రువపత్రాన్ని ఇస్తున్నామని, త్వరలో ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. మీ కుటుంబానికి మార్గదర్శి అయిన సెంటిని బయో ప్రొడక్ట్స్ యాజమాన్యం స్వయంగా ఇంటికొచ్చి మీకు ఆటోను, ప్లైవుడ్ కంపెనీ ద్వారా కుట్టుమిషన్ అందించారని, పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు వీరు మార్గం చూపుతారని తద్వారా కష్టపడి, ఆర్థికంగా నిలదొక్కుకొని మరొకరికి మీరు మార్గదర్శకులయ్యే స్థాయికి ఎదిగి ముఖ్యమంత్రిగారి ఆకాంక్షలను నెరవేర్చాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. వెంకటరావమ్మ నివాసం వద్ద కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పీ4 కార్యక్రమం మహాయజ్ఞం వంటిదని, దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ఎంతో ముందుచూపు కలిగిన ముఖ్యమంత్రి పీ4 విధానాన్ని ప్రవేశపెట్టి బంగారు కుటుంబాలను ఎంపిక చేసి, మార్గదర్శుల సాయంతో ఆ కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని, పేదరికం నుంచి బయటపడాలన్నదే లక్ష్యమన్నారు. పీ4 కార్యక్రమం ఎన్‌టీఆర్ జిల్లాలో కార్యరూపం దాల్చడం, జిల్లా అధికారిగా గర్వకారణంగా ఉందన్నారు. జిల్లాలో 96 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వీటికి మార్గదర్శులను తోడు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ నలుగురు మార్గదర్శుల స్ఫూర్తితో ముందడుగు వేసేందుకు మరింత మంది మార్గదర్శులు ముందుకు రావాలన్నారు. బంగారు కుటుంబాలకు, సహాయాన్ని స్వయంగా వారే అందించి, వారు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషిచేయడం ద్వారా రాబోయే తరంలో వారి కుటుంబ సభ్యులకు ఒక మంచి కార్యక్రమాన్ని అందించామనే సంతృప్తి మార్గదర్శులకు మిగుల్చుతుందనే దాంట్లో ఎలాంటి సందేహం లేదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

## మురుగులమ్మ తల్లి ని దర్శించుకున్న మంత్రి సుభాష్



అమలాపురం ఏప్రిల్ 29 మనం ప్రతినిధి అమలాపురం రూరల్ బండారులంక గ్రామ దేవత శ్రీ గంగాదేవి మురుగులమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవమునకు మంగళవారం రాష్ట్రమంత్రి వాశంశెట్టి సుభాష్ విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, శ్రీశైలం ట్రస్టీ చింతా శంకరమూర్తి, కాశిన చినబాను, బుట్టె నందికేశ్వర దైవజ్ఞ, బళ్ల శ్రీనివాస చక్రవర్తి, సత్యన్నారాయణ రాజు తదితర ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## మెగా జాబ్ మేళా మే 9కి వాయిదా

### మంత్రి కందుల దుర్గేష్ వియత్నాం దేశ పర్యటన నేపథ్యంలో వాయిదా

### వియత్నాం నుండి తిరిగి రాగానే జాబ్ మేళా నిర్వహణ



నిడదవోలు ఏప్రిల్ 29 మనం న్యూస్ నిడదవోలు నియోజకవర్గ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడం కోసం స్థానిక ఎస్ వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా మే 3వ తేదీ నుండి మే9 కి వాయిదా వేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మే 1 నుండి 6 వ తేదీ వరకు వియత్నాం దేశంలోని హోచిమిన్ నగరంలో జరగబోయే బుద్ధ భగవానుడి అవశేషాల ప్రదర్శనకు భారత దేశం తరపున కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుతో కలిసి తాను వెళ్లాలని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంవో) నుండి ఆదేశాలు వచ్చిన నేపథ్యంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బౌద్ధ ధార్మిక కార్యక్రమ నిర్వహణ బాధ్యతను విజయవంతంగా ముగించుకొని వియత్నాం నుండి తిరిగి భారతదేశానికి రాగానే మెగా జాబ్ మేళా నిర్వహించి 1302 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు.

# నీట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..





ఏలూరు,ఏప్రిల్ 29,మనం బ్యూరో :ఏలూరు జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో పరీక్షకు హాజరు కానున్న 1200 మంది అభ్యర్థులు..పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు మాత్రమే అనుమతించబడుతుంది..ఏలూరు జిల్లాలో మే 4న నీట్ యూజి (నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నీట్ యూజి జిల్లాస్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4వ తేదీన జరిగే నీట్ పరీక్షకు ఏలూరులోని కస్తూరిభా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూల్, దెందులూరు మండలం గోపన్నపాలెం లోని కేంద్రీయ విద్యాలయం, గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షకు 1200 మంది విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష మే 4వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ఉదయం 11.00 గంటల నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్షా పేపర్లు తెచ్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్షా పేపర్లను ఆల్ సూపరింటెండెంట్లు పోలీసు వారి సహకారంతో తీసుకురావాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో వీల్ చైర్లు, సహాయకులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం పరిధిలో 144వ సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపులు, త్రాగునీటి వసతి కల్పించడంతోపాటు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. కేవలం అడ్మిట్ కార్డుతో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పన్నులు తదితరాలు పరీక్షా కేంద్రంలో అందించబడతాయన్నారు. పరీక్షల నిర్వహణకు సిటీ కో-ఆర్డినేటర్ గా కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ వ్యవహరిస్తారన్నారు. పోలీస్ శాఖ తరపున ఏలూరు డిఎస్పీ, విద్యాశాఖ తరపున జిల్లా విద్యాశాఖ అధికారి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఉంటారని, ప్రతి పరీక్షా కేంద్రానికి తహశీల్దార్లు మెజిస్ట్రేరియల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. వీరు పరీక్ష ముందురోజు ఆయా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మహిళా పోలీసులను కూడా నియమించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, సిటి కో-ఆర్డినేటర్ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ బూర్ సింగ్ మీనా, డిఇఓ యం. వెంకటలక్ష్మమ్మ, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, తహశీల్దార్లు జి.వి. శేషగిరి, బి. సుమతి, ఎన్ఐసి డిఐవో బి. భానుప్రకాష్, ఆయా పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాల్స్, విద్యుత్, ఆయా బ్యాంకుమేనేజర్లు పాల్గొన్నారు.

## పహల్గాం ఘటనలో అసువులు బాసిన కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం




గొల్లప్రోలు ఏప్రిల్ 29 మనం న్యూస్, జమ్ము కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై పాకిస్తానీ ఉగ్రవాదులు సృష్టించిన మారణ హోమంలో 26 మంది హిందువులు ప్రాణాలు కోల్పోయారు దీనిపై భారతదేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది దేశవ్యాప్తం గాప్రజలు పాకిస్తాన్పై భారత్ తగు చర్యలు చేపట్టాలంటూ నినాదాలు చేశారు దీనిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద మంగళవారం పహల్గాంలో అశువులు బాసిన సోమిశెట్టి మధుసూదన్ రావు మధుసూదన్ రావుబాధ్యతకుటుంబానికినివాళులు అర్పిస్తూ బాధ్యత కుటుంబానికి5లక్షలు ఇన్సూరెన్స్50.లక్షలు జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ సొంత నిధులను పహల్గాం బాధ్యత కుటుంబానికి అందజేశారు దీనిపై మంగళవారం తెల్లవారుజాము నుండి పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి పిఠాపురంగొల్లప్రోలుమండలాల నుండి పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు పి ల్లా శివశంకర్ చెల్లి బోయిన సతీషు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కురుమళ్ళ రాంబాబు జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బస్సా చిట్టిబాబు మామిడాల సూరిబాబు పర్ల రాజా బర్రెడ్డి గంగ అలాగే వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు మర్రెడ్డి మిత్రమండలి సభ్యులు మంగళగిరి పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు,

## పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అరుదైన గౌరవం

### మే 1-6 వరకు వియత్నాంలో జరగబోయే బుద్ధ భగవానుడి అవశేషాల ప్రదర్శనకు కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుతో కలిసి దుర్గేష్ వెళ్లాలని పీఎంవో నుంచి ఆదేశాలు

### మంత్రి కందుల దుర్గేష్ కు లభించిన ప్రత్యేక గౌరవంపై ప్రభుత్వం, ప్రజల నుండి ప్రశంసల వెల్లువ

### తనకు లభించిన అవకాశంపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్



విజయవాడ ఏప్రిల్ 29 మనం బ్యూరో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు కేంద్రం నుండి అరుదైన గౌరవం దక్కింది. వియత్నాంలోని హోచిమిన్ నగరంలో మే 1 నుండి 6వ తేదీ వరకు జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమానికి భారత దేశం నుండి బుద్ధ భగవానుని పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు)ప్రదర్శించే నిర్వహణ బాధ్యతలను కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అప్పగిస్తూ పీఎంవో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో భారత ప్రభుత్వం దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను పటిష్ట భద్రత నడుమ న్యూఢిల్లీ నుండి భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్(ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ లో తీసుకెళ్లనుంది. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హోచిమిన్ నగరంలో ప్రదర్శించనుంది. తద్వారా వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. బౌద్ధ మతం పరిఢవిల్లిన భారత నేల నుండి తీసుకెళ్లిన బుద్ధుడి పవిత్ర అవశేషాలను ప్రదర్శన తర్వాత మంత్రుల బృందం భారత్ తరలించనుంది. పీఎంవో ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ వెళ్లనున్నారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ తనకు లభించిన అవకాశం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత నిర్బంధ ప్రవేశాల షెడ్యూల్.



పోడూరు ఏప్రియల్ 29 మనం న్యూస్ : విద్యాహక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణకు మే 2 నుండి మే 19వరకు సమయం ఇచ్చినట్లు మండల విద్యాశాఖాధికారులు జి.విజయ కుమార్, జి వి. సూర్యనారాయణలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ప్రాథమిక వివరాలతో సియస్ఇ.ఏపి.జిఓవి.ఇన్ వెబ్ సైట్ లో మాత్రమే అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత చిరునామా కోసం దరఖాస్తుదారుల తల్లిదండ్రుల ఆధార్, ఓటరు కార్డు, రేషను కార్డు, భూమి హక్కుల పత్రం, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు, పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, విద్యుత్తు బిల్లు, అద్దె ఒప్పంద పత్రాల్లో ఏదో ఒక గుర్తింపు కార్డు, పిల్లల వయసు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలని అన్నారు.

# చందుర్తి వీఆర్వో డిప్యూటేషన్ పై బదిలీ

గొల్లప్రోలు ఏప్రిల్ 29 మనం న్యూస్. గొల్లప్రోలు మండలం చెందుర్తివీఆర్వో గా బాధ్యతలు నిర్వహిస్తున్న పెదిరెడ్ల పద్మ శేఖర్ ను సోమవారం సాయంత్రం రెవెన్యూ అధికారులు డిప్యూషన్ పై బదిలీ చేశారు వివరాల్లోకి వెళితే చెందుర్తిలో అక్రమ గ్రావిల్ తవ్వకాల పట్ల మనం తెలుగు జాతీయ దినపత్రిక కథనంతో వీఆర్వో పద్మ శేఖర్ ను కాకినాడ జిల్లా ఉన్నత అధికారులు శాఖా పరమైన చర్యల్లో భాగంగా కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలంలో జరుగుతున్న రీ సర్వే కు తాత్కాలికంగా బదిలీ చేసినట్లుగా గొల్లప్రోలు రెవెన్యూ కార్యాలయం వర్గాల నుండి ప్రాథమిక సమాచారం.

# ధాన్యం కొనుగోలులో సమస్యను పరిష్కరించండి

**కలెక్టర్, సివిల్ సప్లై ఎండీ ని కోరిన ఎమ్మెల్యే సత్యానందరావు.**



ఆలమూరు ఏప్రిల్ 29 మనం న్యూస్. ధాన్యం కొనుగోలలో ఏర్పడిన సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, సివిల్ సప్లై ఎండీ మనజీర్ జిలానీ సమూన్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఫోన్ ద్వారా సంభాషించి కోరడం జరిగింది. ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామం నుండి మోదుకుర్రు గ్రామం వెళ్తుండగా రైతుల సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే వారి వద్ద ఆగి విషయాన్ని తెలుసుకున్నారు. సమస్యను పై అధికారులతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. తమ గోడును విని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు తెలియజేయడంపై రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ...





కుక్కునూరు, ఏప్రిల్ 29 ( మనం న్యూస్) మండలంలో పెద్ద రావి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పని చేస్తున్నటువంటి 200 మంది ఉపాధి హామీ కూలీలకు జనసేన గ్రామ కన్వీనర్ (8 వ వార్డ్ మెంబెర్ )మజ్జిగ ప్యాకెట్లను అందచేసి ఈ మండే ఎండలో వారి దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా గాడిద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సామాజిక సేవల స్ఫూర్తితో అందులో భాగంగా వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కోసం నా వంతు ఉడతా సహాయంగా నేడు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు

# నేటితో ముగియనున్న 5% రిబేటు

**- కమీషనర్ కేతన్ గార్గ్**



రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 29 : 2025-26 సంవత్సరము యొక్క పన్ను ఏకమొత్తముగా చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వము 5% రిబేటుతో ఇంటి మరియు ఖాళీస్థలముల యొక్క పన్ను చెల్లించుటకు కల్పించిన అవకాశం నేటితో (ఈనెల 30) ముగియనున్నదని, పన్ను చెల్లింపుదారులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. యింకనూ పన్ను చెల్లించని వారికి తెలియచేయాలని సచివాలయ పరిపాలనా కార్యదర్శులను మరియు రెవెన్యూ సిబ్బందిని ఆయన ఆదేశించారు.

# వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధిగా కప్పల శ్రీధర్

**ఇది కష్టానికి దక్కిన గౌరవం - కప్పల శ్రీధర్**



ఆత్రేయపురం ఏప్రిల్ 29 మనం న్యూస్. రాష్ట్ర వ్యాప్తంగా వైస్సార్సీపీ పార్టీ గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేక్రమంలో పార్టీ కష్టకాలంలో అండగా ఉన్న నాయకులను గుర్తించి వారికి తగిన పదవులు ఇవ్వడం జరుగుతుంది. అదే కోవలో కొత్తపేట నియోజకవర్గంలో బలమైన నాయకుడుగా ఎదుగుతున్న ఎస్సి సామాజిక వర్గానికి చెందిన కప్పల శ్రీధర్ ను జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ సోమవారం పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి వెల్లడించడం పై కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, శ్రీధర్ అనుచరులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# వారి ప్రతిభ అసామాన్యం

**- కలెక్టర్ పి ప్రశాంతి**



రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 29 :తూర్పుగోదావరి జిల్లా కు చెందిన ఇటీవల పదవ తరగతి పరీక్షలు రాసిన ప్రత్యేక అవసరాలు కలిగిన 126 మంది ఉత్తీర్ణత సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అభినందించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కలెక్టర్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ను కలిసిన వారిలో సర్వ శిక్ష అభియాన్ ఎస్ సుభాషిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలలో 126 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 88.86% ఉత్తీర్ణత సాధించడం స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. వీరిలో ఉత్తమ ఫలితాలు సాధించి మొదటి స్థానంలో నిలిచిన రాజమండ్రి రూరల్ మండలానికి సంబంధించి సాటిలైట్ సిటీ పాఠశాల విద్యార్థి చిరంజీవి శివశంకర్, రాజమండ్రి అర్బన్ మండలానికి చెందిన నవ్య శ్రీ, తాళ్లపూడి అన్నదేవర పేట కు ఆకుల లావణ్య లక్ష్మి, తదితరులను అభినందించి భవిష్యత్తులో మరింత బాగా రాణించాలని అభిలాషించారు. ఇదే సమయంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన ఆటల పోటీ నందు తూర్పుగోదావరి చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారన్నారు.సోను ప్రదీప్ రాజమండ్రి రూరల్ ధవలేశ్వరం భవిత కేంద్రం చెందిన విద్యార్థి బేస్ బాల్ నందు రాష్ట్ర స్థాయి బంగారు పతకాన్నీ సాధించారనీ,గంధం అర్జున్ , ఆర్ జోషి , కే శకుంతల, ఎం అభి లు 100 మీటర్లు, 50 మీటర్లు వివిధ విభాగాల నందు ద్వితీయ స్తానన్నీ పొంది రజిత పథకాన్ని సాధించారన్నారు. సాయి షణ్ముఖ పరుగు పందెంలో తృతీయ స్థానాన్ని పొంది కాంస్య పతకాన్ని సాధించారనీ కలెక్టర్ తెలిపారు. జిల్లా నుండి పాల్గొన్న ఆరుగురు విద్యార్థులు 6 పతకాలు సాధించి రాష్ట్రస్థాయిలో మన జిల్లాని ముందు వరసలో ఉంచడం పట్ల వారిలోని ప్రతిభను గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రత్యేక అభినందలు తెలియ జేయడం జరిగింది. జిల్లాలో ప్రత్యేక అవసరాలు కల 145 మంది విద్యార్థుల లో 126 మంది ఉత్తీర్ణులై 86. 89 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎస్ ఎస్ ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సుభాషిణి తెలిపారు. నలుగురు విద్యార్థులు హాజరు కాలేదన్నారు.

# ప్రశాంతంగా నీట్ పరీక్షలు

**సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు**



రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 29:నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎం ట్రన్స్ టెస్ట్ ( యూ జీ ) 2025 పరీక్షలు ప్రశాంత వా తావర ణంలో సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో నీట్ ఎగ్జామ్స్ పై సమన్వయ శాఖల అధికారు లతో పరీక్షల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ నీట్ - 2025 పరీక్షలు మే 4 వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు , పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 8 కేంద్రాల్లో 2760 మంది అభ్యర్థులు నీట్ పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు మరియు భద్రతను, ఆన్సర్ స్క్రిప్ట్ బండిల్స్ రవాణా సమయంలో తగిన బందోబస్త్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణా కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అనుగుణంగా పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలని తాహసిల్దార్ల ను ఆదేశించారు. నీట్ పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద మే నెల మూడు, నాలుగు తేదీల్లో ఇంటర్నెట్, జిరాక్స్ షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ తెలియ చేశారు. నీట్ ఎగ్జామ్స్ నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని బస్ స్టేషన్ల నుండి సంబంధిత పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ఉదయం ఎనిమిది గంటల నుండి ఒంటి గంట వర కు, సాయంత్రం 5:00 గంటల నుండి 7 గంటల వరకు బస్సు లు తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి పరీక్షా కేంద్రాల వద్ద మె డికల్ కిట్లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లతో వైద్య సిబ్బంది ని ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఫైర్ సేఫ్టీ సర్వీసు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్వో, టి. సీతారామమూర్తి, నోడల్ ఆఫీసర్, ప్రిన్సిపల్ కేంద్రీయ విద్యాలయ జి. విజయ లక్ష్మి, డి సి హెచ్ ఎస్, ఏడి, విజయలక్ష్మి, జిల్లా ఫైర్ ఆఫీసర్, ఎమ్ మార్టిన్ లూథర్ కింగ్ , జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతా మణి, తహసిల్దార్ పాపా రావు, తదితరులు పాల్గొ న్నారు.

# లక్ష కోట్లతో అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు విచ్చేస్తున్న ప్రధాని మోడీకి జన సునామీలా స్వాగతం పలుకుదాం







- ప్రధాని మోడీ ఏ రాష్ట్రానికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ సభ గుర్తుకు వచ్చేలా ప్రధానికి స్వాగతం పలుకుదాం
- రాష్ట్రజి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

జగ్గయ్యపేట ఏప్రిల్ 29 మనం న్యూస్ మే రెండవ తేదీన లక్ష కోట్లతో అమరావతి రాజధాని పూనర్ నిర్మాణం పనులకు శంకుస్థాపనకు విచ్చేస్తున్న ప్రధాని మోడీకి జన సునామీల స్వాగతం పలుకుదామని ప్రధాని మోడీ ఏ రాష్ట్రానికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ సభ ఆయనకు గుర్తుకు వచ్చేలా తరలి వెళ్లి ప్రధాని మోడీకి స్వాగతం పలుకుదామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితా అన్నారు.బిమే 2 న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభని జయప్రదం చేయాలని జగ్గయ్యపేట పట్టణంలోనీ ఎస్ వి ఎస్ కళ్యాణ మండపంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవిత పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లాపార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ , మాదిగ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి తదితర నేతలు ప్రసంగిస్తూరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి చేస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను మహాసభను జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకుల సమన్వయంతో జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి 20వేల మందిని అమరావతి మోడీ సభకు తరలి వెళ్లేలా కార్యచరణ రూపొందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బిబిగత ఐదేళ్లు పడిన కష్టాన్ని ప్రజలు గుర్తుచేసుకొని కసిగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభానికి తరలి రావాలని పెద్దలు కోరారు. ఒక్క అవకాశం ఉంటూ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. దివంగత ఎన్టి రామారావు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి చేర్చితే జగన్మోహన్ రెడ్డి తన తుగ్లక్ చర్యలతో తెలుగువారి పరువును ప్రపంచ స్థాయిలో తీశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం నచ్చే రాజధానిగా అమరావతిని నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా సమపాళ్లలో ముందుకు తీసుకు వెళుతున్న నాయకత్వ దక్షత కేవలం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి హాయంలో స్కీములు పేరుతో పెట్టిన సంక్షేమ పథకాలు అన్ని పోయి స్కాములుగా మిగిలాయని ఎద్దేవా చేశారు. ప్రజలు సంపూర్ణ అధికారమిస్తే మోడీ మెడలు వంచి రాజధానిని కడతాను అన్న వ్యక్తి మూడుముక్కల ఆటఆడారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్ర అంగన్వాడి సంఘ అధ్యక్షురాలు ఆచంట సునీత, జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాల తెలుగుదేశం పార్టీల అధ్యక్షులు,బిజెపి నేత మన్నే శ్రీనివాసరావు, కౌన్సిల్ సభ్యులు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితను నియోజకవర్గ బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారన్నీ నిర్వహించారు.

# మే డే రోజున 10 లక్షల పోస్టల్ ఇన్సూరెన్స్ చేయిస్తాం

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి**



రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 29 : మేడే అంటే సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల పండుగ అని, అదే రోజున కాంగ్రెస్ పార్టీలో ఉన్న డ్రైవర్లందరికీ 10 లక్షల రూపాయల పోస్టల్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని ఉచితంగా చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి వెల్లడిరచారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో టీకే మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి అనుమతి మేరకు 30 మందితో వేసిన డిసిసి కమిటీని ఆయన ప్రకటించారు. వారికి మేడే రోజున డిసిసి కార్యాలయంలో నియామక ఉత్తర్వులు అందచేస్తామన్నారు. ఆలూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణను చాలా దారుణంగా హత్య చేసారని ఆందోళన వ్యక్తం చేసారు. దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న డ్రైవర్లు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, రెండు ఫొటోలతో వస్తే మే డే రోజు పోస్టల్ ఇన్స్యూరెన్స్ చేయిస్తామన్నారు. వారి పిల్లలకు కొత్త దుస్తులు, బ్లేజర్స్ కూడా ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఎవరూ అంగీకరించవద్దని కోరారు. మీటర్ల పేరుతో దోపిడికి తెరతీసారని ఆరోపించారు. పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ మే నెలలో రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం అన్ని స్థాయిల్లో జరుగుతుందని, కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. డిసిసి అధ్యక్షుడు టీకే కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ డాక్టర్ వడయార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు మోతా శారద, నగర అధ్యక్షుడు అబ్దుల్లా షరీఫ్, నాయకులు బత్తిన చంద్రరావు, బిల్డర్ బాబీ, వై.శ్రీనివాస్, పట్నాల శ్రీనివాసరావు, తాడాల కొండరాజు, మణి, కిశోర్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఆక్వా సాగు విరామం అవగాహనా సదస్సులు

**స్వచ్ఛందంగా ముందు కొస్తున్న రైతులు**



పాలకొల్లు, ఏప్రిల్ 29,మనం ప్రతినిధి జోరుగా ఆక్వా సాగు విరామం అవగాహనా సదస్సులు జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు నేత్రుత్వం లో జోరుగా సాగుతున్నాయి. రైతులు కూడ స్వచ్ఛందంగా ముందు కొస్తున్న న్నారు.జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యం లో మంగళవారం పెనుమంట్ర గ్రామం లో పంట విరామం నిమిత్తం ఆక్వా సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సు లో ఆలమూరు, జుత్తిగ,మల్లిపూడి,నత్తరామేశ్వరం సంఘీభావం తెలిపారు. బోనం చిన బాబు, బోనం వెంకట రంగయ్య నాయుడు,సంఘ్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# మండల పరిషత్తులో సర్వసభ్యసమావేశం..

**పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు సన్మానం..**







పోలవరం,ఏప్రిల్ 29(మనం న్యూస్):పోలవరం మండలంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షులు సుంకర వెంకటరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలములోని అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో శాఖల వారిగా సమీక్ష సమావేశము నిర్వహించారు. మండలలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానములో ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు విద్యార్థులను మండల విద్యాధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షములో సన్మానం చేశారు. మండలంలో అభివృద్ధి పనులపై,వివిధ సంక్షేమ పథకాలపై మండల స్థాయి అధికారులతో మండల పరిషత్ అధ్యక్షులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చెరుకూరి శ్రీనివాస్ బాబు, వైస్ ఎంపీపీ మిడియం సింగరాజు, మండల విద్యాశాఖ అధికారి జే సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యత కుటుంబానికి ఎల్.ఓ.సి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మెరుగైన వైద్యం కోసం రూ.2.5 లక్షల ఎల్ వో సి మంజూరు



ఆగిరిపల్లి,ఏప్రిల్ 29: (మనం న్యూస్)బీఏ ఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదు కొలుసు పార్థసారధి,అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎం ఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన కె, రంగమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారి దృష్టికి తీసుకురాగా కేవలం 24 గంటల్లో మంగళవారం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2.5 లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎల్.ఓ.సి ని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుఒక్క రోజులో 2.5లక్షల సహాయం అందించిన మంత్రికి జీవితాంతం ఋణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తమ కృతజ్నతను తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, శివరామకృష్ణ, వేణు, వడ్లమాను మాజీ ఎంపీటీసీ జల సూత్రం వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన నెట్టెం రఘురాంకు శుభాకాంక్ష లు తెలిపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తదితర నేతలు





జగ్గయ్యపేట ఏప్రిల్ 29 మనం న్యూస్ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం కు నేతలు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ శుభాకాంక్షలు తెలియజేసి అభిమానాన్ని చాటారు. కె డిసిసి బ్యాంక్ చైర్మన్ గా నెట్టెం రఘురాం ను నియమిస్తూసోమవారం ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసిన విషయం విధితమే. కేడీసీసి బ్యాంకు చైర్మన్ గా నెట్టెం రఘురామను నియమించారన్న వార్త తెలియగానే నేతలు కార్యకర్తలు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు భారీగా తరలివచ్చారు. మంగళవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, నెట్టెం రఘురాం నివాసానికి విచ్చేసి నెట్టెం రఘురాం కు వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నేత నియోజకవర్గ సమన్వయకర్త శ్రీరామ్ చినబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, యువ నేత శ్రీరామ్ సాయి ప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా పలుగురు కౌన్సిల్ సభ్యులు నేతలు ప్రముఖులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీల మండల అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, సీతారామయ్య, తదితర తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో నెట్టెం రఘురాం నివాసానికి తరలివచ్చి ఆయనకు తమ శుభాకాంక్షలు అందించారు.

## వైసిపి జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు తంగేలమూడి రామారావు ను అభినందించిన తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట ఏప్రిల్ 29 మనం న్యూస్వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడిగా నియమితులైన తంగేళ్ల మోడీ రామారావును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అభినందించారు.జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఇటీవల కాలంలో నూతనంగా నియమితులైన ఎన్టీఆర్ జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు తంగేలమూడి రామారావు మొట్టమొదటిసారిగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్ల తరబడి పూడి పోయిన డ్రైనేజీ వ్యవస్థకు మోక్షం



కైకలూరు, ఏప్రిల్ 29,మనం ప్రతినిధి :మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఏళ్ళ తరబడి చుట్టుపక్కల నివాసిస్తున్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి నీరు డ్రైనేజీలో నిలవ ఉండటంతో పరిసరాల ప్రాంతం దుర్గంధ భరితంగా మారుతున్నాయని, దీనితో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సాయంత్రం అయితే చాలు దోమలు సైరా విహారం చేస్తున్నాయి. రాబోయే వర్షాకాలం ప్రారంభంలో సీజన్ వ్యాధులు ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు దోమల బెడదతో మరింత కష్టాలు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది, ఈ పరిస్థితుల నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సారథ్యంలో కైకలూరు గ్రామపంచాయతీ పరిధిలోని సంవత్సరాల తరబడి పూడిపోయిన డ్రైనేజీ సమస్యను పరిష్కారానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో డ్రైనేజీ వ్యవస్థను పూడిక తీయడంతో పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పాలక వర్గానికి,కార్యనిర్వహణ కార్యదర్శి పి.యన్.పి ఆనంద్ భూషణ్ కి ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, టిడిపి బూత్ కన్వీనర్ రసూల్ ఖాన్, పంచాయతీ సిబ్బంది. సాయి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ అన్నదానం క్యాంటీన్ ఏర్పాటు.

**నిర్వహణ తుమ్మల పల్లి రమేష్.**



కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రియల్ 29: మనంన్యూస్. జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ జనసేన నాయకులు ఈరోజు అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని , నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, టాటా శ్రీను,ఉలిసి ఐ రాజు, సత్తి సోమరాజు, సూరపరెడ్డి నరేష్, రాజనాల శ్రీను,డ్రిల్ మాస్టర్, శ్రీమన్నారాయణ, ఇతరులు పాల్గొన్నారు


## పలువురిని పరామర్శించిన జనసేన యువనేత సామినేని వెంకట కృష్ణ ప్రసాద్



జగ్గయ్యపేట ఏప్రిల్ 29 మనం న్యూస్ జనసేన యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ మంగళవారం పలువురిని పరామర్శించారు. జగ్గయ్యపేట పట్టణంలోని కాకాని నగర్ కు చెందిన ఆకునూరి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యలతోచెందారన్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ పరామర్శించారు. జగ్గయ్యపేట పట్టణం 23వ వార్డుకు చెందిన గెల్ల శోభన్ బాబు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు అన్న విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కృష్ణ ప్రసాద్ పరామర్శించారు. పట్టణానికి చెందిన పోలంపల్లి బాలకోటి ఇటీవల వైద్యశాలలో సర్జరీ చేయించుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లిన కృష్ణ ప్రసాద్ వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిల్ సభ్యులు పి రోశయ్య, నేతలు ఆవాల భవాని ప్రసాద్ ,షేక్ సత్తార్ సయ్యద్ ఫయాజ్ షేక్ మస్తాన్ కామేపల్లి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# పక్షుల సంరక్షణ కేంద్రంలో నీటి కొరత

### పక్షుల కేంద్రంలో నీటిమట్టం పెంచాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ ఎస్ భాస్కరరావు డిమాండ్ చేశారు





కైకలూరు, ఏప్రిల్ 29, మనం ప్రతినిధి : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కొల్లేరు సరస్సు పరిధిలోని ఆటపాక పక్షుల సంరక్షణా కేంద్రం ఈఏడాది ఏప్రిల్ నె లలోనే వేసవి ప్రారంభంలోనే తీవ్ర నీటికొరతతోపక్షులు అల్లాడుతున్నాయని,ఆహారం,ఆవాసం కోసం ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని,వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించి పక్షుల కేంద్రంలో నీటి మట్టం పెంచాలని పర్యావరణ ప్రేమికుడు,ప్రజాస్వామ్య పరి రక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.ఎస్.భాస్క రరావు డిమాండ్ చేశారు. కైకలూరు మండలం ఆటపాక గ్రామం పరిధిలో ఏర్పాటుచేసి న వలస పక్షుల సంరక్షణ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతి పెద్ద మంచి నీటి సరస్సు కొ ల్లేరని,వలస పక్షుల పరిరక్షణకు ఆటపాకలో 286 ఎక రాల్లో స్థావరాలను ఏర్పాటుచేసి సంరక్షిస్తున్నారు.ప్ర పంచంలోనే అరుదైన పెలికాన్ పక్షులు విదేశాల నుండి ఆటపాక పక్షుల కేంద్రానికి సంతానోత్పత్తి కోసం వలస వస్తాయి,దీంతో ఈకేంద్రాన్ని" పెలికాన్ ప్యారడైజ్" గా పిలుస్తారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉండటంతో ప క్షుల కేంద్రంలోని నీటిమట్టం చాలావరకుతగ్గిపోయిం దని,కొన్నిచోట్ల ఎండిపోయి .చేపలు కూడాచచ్చిపో తున్నాయని,నీరులేక,ఆహారం దొరకక ఇక్కడ నివాసం ఉండే పక్షులు ఇతర ప్రాంతాలకు వెళ్లి పోతున్నాయని, ఈనేపథ్యంలో పక్షుల కేంద్రం కళాహీనంగా మారే ప్రమా దం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.ఏప్రిల్ నెలలో కాల వలకు నీటి విడుదలను నిలిపి వేసినప్పుడు పక్షులకేం ద్రంచెరువును పూర్తిస్థాయిలో నింపడంపై అధికారులు శ్రద్ధ చూపలేదని,దాని ఫలితంగానే రోజురోజుకునీరు అడుగంటి ఎండిపోతుందని ఆరోపించారు.పక్షుల కేం ద్రంకుపక్కనుండి పోల్ రాజ్ డ్రైన్ ప్రవహిస్తూ ఉంటుం దని దాని నుండి కూడా నీటిని పూర్తి స్థాయిలో నింప లేదని స్థానికులు ఆరోపిస్తున్నారన్నారు.ప్రతి వేసవిలో ఇదే పరిస్థితి ఏర్పడుతున్న అధికారులు ముందస్తు చ ర్యలు చేపట్టటం లేదనిమండిపడ్డారు..పక్షుల కేం ద్రంలో సరిపడ నీరులేక సుమారు నెలరోజుల నుండి బోటుషికారు"కూడానిలిపివేయటంపైఆయన ఆగ్ర హంవ్యక్తం పరిచారు.ప్రతి సంవత్సరం వేసవిలో నీటి మట్టం తగ్గుతుందని తెలిసి నప్పటికీ అధికారులు చెరువును పూర్తిస్థాయిలో నింపే ప్రయత్నం చేయటం లేదన్నారు.పక్షుల కేంద్రం ప్రక్కనే ఉన్న చేపలు చెరువు లలో పుష్కలంగా నీటి నిల్వలు ఉంటే ఈ కేంద్రంలో లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ప్రక్కనే పోల్ రాజ్ డ్రైన్ ఉన్నప్పటికీ నీటితో నింపలేకపోయారన్నారు. బోటు షికారు నిలిపివేయడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు నిరుత్సాహంతో తిరిగి వెళుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.అనేక కారణా లతో పక్షుల పర్యాటక కేంద్రం సందర్శకులులేక వేల వే ల పోతుందన్నారు.మంచినీటి చెరువులను నింపటా నికి ప్రస్తుతం కాలవుల ద్వారా నీటిని విడుదల చేయ డం జరిగిందని, అధికారులు స్పందించి పక్షుల సంరక్ష ణ కేంద్రానికి కూడా నీటిని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఏ ఈ సెలవు పై వెళ్లిన రెండు నెలలు అయినా ఎందుకు ఇన్చార్జి నియమించలేదంటూ అధికారులను ప్రశ్నించిన కౌన్సిల్ సభ్యులు రోశయ్య








### మున్సిపల్ కమిషనర్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన చైర్మన్ రాఘవేంద్ర

### కౌన్సిల్ సభ్యులందరూ కలసి సంతకాలు చేసి ఇస్తే కమిషనర్ కు రావలసిన బెనిఫిట్స్ ఆపేలా ఫిర్యాదు చేద్దామని ప్రతిపాదన

జగ్గయ్యపేట ఏప్రిల్ 29 మనం న్యూస్ లక్షలాది రూపాయల పనులను చేసిన కాంట్రాక్టర్లకు రూపాయి బిల్లులు చెల్లించకపోవడంతో వారు తెచ్చిన డబ్బుకు వడ్డీలు చెల్లించలేక వీధిన పడుతున్నారని రెండు నెలలుగా ఏ ఈ సెలవు పై ఉన్న ఇన్చార్జి ఎందుకు నియమించలేదంటూ కౌన్సిల్ సభ్యుడు పి రోశయ్య కౌన్సిల్లో అధికారులను ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో పలు అంశాలపై సభ్యుల మధ్య వాడి వేడి చర్చ సాగింది. కౌన్సిల్ సమావేశంలో వార్డు సభ్యులు పి రోశయ్య మాట్లాడుతూ వార్డులోని ఎర్ర కాలువలో వైద్యశాలలకు చెందిన వ్యర్థాలు కలుస్తున్నాయని వాటిని నియంత్రించాలని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అన్నారు. మున్సిపల్ ఏఈ రెండు నెలలుగా లేరని ఇన్చార్జి నియమించలేదని ఇన్చార్జి లేకుండా పనులు ఎలా జరుగుతున్నాయి అంటూ ప్రశ్నించారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి వార్డుల్లో పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు రాక వీధిన పడుతున్నారని వారికి బిల్లులు తయారుచేసి అప్లోడ్ చేసేందుకు ఏఈ లేరని మరి మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ పనులు ఎలా జరుగుతున్నాయి అంటూ ప్రశ్నించారు. దీనిపై చైర్మన్ రాఘవేంద్ర సమాధానమిస్తూ ఏఈ ఇన్చార్జి నియమించామని చెబుతూ కమిషనర్ను వివరణ కోరగా రెండు రోజుల క్రితమే ఇన్చార్జి నియమించామని కమిషనర్ చెప్పడంతో రెండు నెలల క్రితం ఏఈ సెలవు పై వెళ్తే రెండు రోజుల క్రితం ఇన్చార్జి నియమించటమేంటంటూ పి రోశయ్య ప్రశ్నించారు. ఈ అంశంపై కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ సైతం అధికారుల తీరును నిలదీశారు.ఈ సందర్భంగా బిల్స్ అప్లోడ్ పై కమిషనర్ రామ్మోహన్ కు కౌన్సిల్ సభ్యులకు చైర్మన్ రాఘవేంద్రకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. చైర్మన్ రాఘవేంద్ర కమిషనర్ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. బిల్లులు సకాలంలో అప్లోడ్ చేయకపోవటానికి కారణాలను చెప్పాలని ప్రశ్నించారు. వెబ్ సైట్లు ఓపెన్ కాలేదని కమిషనర్ సమాధానం ఇచ్చారు. మున్సిపల్ అకౌంట్స్ అధికారిని కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ గత కాలంలో జరిగిన బిల్స్ కనిపించడం లేదని కొత్త బిల్స్ మాత్రమే అప్లోడ్ చేస్తున్నామని వివరించడంతో కౌన్సిల్ సభ్యులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కౌన్సిల్ సభ్యులు పి రోశయ్య ,వట్టెం మనోహర్లు ఈ అంశంపై కమిషనర్ తీరును తప్పుపట్టారు. వాదోపవాదాలు అనంతరం చైర్మన్ రాఘవేంద్ర కౌన్సిల్ సభ్యులందరూ సంతకాలు చేసి ఇస్తే వచ్చే నెలాఖరుకు రిటైర్డ్ కానున్న కమిషనర్ కి రావలసిన బెనిఫిట్సు బిల్స్ అన్ని క్లియర్ అయినాకే ఇవ్వాలని ఆర్డీవోకి పంపుదామని అన్నారు. వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ పి రోశయ్యలు ఈ అంశంపై అధికారులతో కౌన్సిల్ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ సచివాలయాల్లో సిబ్బంది పనితీరు సక్రమంగా లేదని 15 సచివాలయాలు ఉన్నఒకటి రెండు సచివాలయాల్లోనే ఇంజనీరింగ్ సిబ్బంది పని చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై డి ఈ వివరణ ఇస్తూ గతంలో జరిగిన పనుల తాలూకు బిల్లులు ఆగటంతో కొత్త పనులు చేయించలేకపోతున్నామని అన్నారు. అక్రమ లే అవుట్లపై పేపర్లో ప్రకటన ఇవ్వడంపై కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్రల మధ్య వాదోపవాదాలు జరిగాయి. పేపర్లో యాడ్ వే సి చేతులు దులుపుకున్నారని అక్కడ బోర్డులు ఏర్పాటు చేయటం అక్కడ పాతిన రాళ్ళను తొలగించడం వంటి చర్యలు చేపట్టడం లేదని వ ట్టెం మనోహర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనికి చైర్మన్ రాఘవేంద్ర సమాధానం ఇస్తూ తాము ప్రకటన ఇచ్చి చేతులు జరుపుకోలేదని ప్రకటనతో అందరికీ ఆ నెంబర్లలో ఎవరు ప్లాట్లు కొనవద్దని బహిరంగంగా తెలియజేశామని అన్నారు. కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై కౌన్సిల్ సభ్యులు పేరం సైదేశ్వర రావు, నకిరికంటి వెంకట్, వట్టెం మనోహర్ ల మధ్య వాదోపవాదాలు జరిగాయి.



**ఆత్మీయ అభినందన సభలో ఆర్డీవో దాసిరాజు**

## వీఆర్వో రామారావు సేవలు అభినందనీయం

పాలకొల్లు, ఏప్రిల్ 29 మనం ప్రతినిధి, : ప్రభుత్వ శాఖల్లో రెవెన్యూ శాఖ ద్వారా ప్రజా జీవితంలో ఏదో రకంగా సేవలు అందుకోవడం జరుగుతుందని నర్సాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు పేర్కొన్నారు. సుమారు 25 ఏళ్లపాటు రెవెన్యూ శాఖలో నీతి నిజాయితీగా సేవలందించిన వీఆర్వో దేవరపు రామారావు శ్ పద్మావతి దంపతుల ఆత్మీయ అభినందన సభకు స్థానిక తహసీల్దార్ యడ్ల దుర్గా కిషోర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఆర్డీవో దాసి రాజు, ప్రముఖ వైద్యులు, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వపు జిల్లా గవర్నర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి, ( బాబ్జి) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజు మాట్లాడుతూ తాను పాలకొల్లు తహసిల్దారిగా పనిచేస్తున్న సమయంలో వీఆర్వో గా రామారావు పని చేశారని, ఇతర శాఖలతో పోలిస్తే రెవెన్యూ శాఖలో ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, వీటిని అధిగమిస్తూ రామారావు చేసిన సేవలు అభినందనీయమని ఆర్డిఓ రాజు ప్రశంసించారు. డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ నైతిక విలువలతో నిర్వహిస్తున్న విధుల్లో అంకితభావం కలిగియున్న రామారావు సేవలను వైద్య రంగంలో ఉపయోగించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని డాక్టర్ బాబ్జి తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. తహసిల్దార్ దుర్గా కిషోర్ మాట్లాడుతూ ఇటువంటి అభినందన సభలు తనకు ఇష్టం ఉండదని వీఆర్వో రామారావు తమ దృష్టికి తీసుకువచ్చారని, అయితే ఇది మీకోసం కాదని తోటి రెవెన్యూ అధికారులకు ఉన్నతాధికారులకు సమాజంలోని మంచి విలువలు కలిగిన వ్యక్తులకు రామారావు సేవలు తెలియజేయడం కొరకు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందని దుర్గా కిషోర్ వెల్లడించారు. ఇటువంటి రెవెన్యూఅధికారులను పలువురు ఆదర్శంగా తీసుకోవాలని తహసిల్దార్ దుర్గా కిషోర్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వేదికను అలంకరించిన పలువురు విశ్రాంత తహసీల్దారులు ఏవి రామాంజనేయులు, వి నర్సయ్య, ఎం సత్యనారాయణ, సిహెచ్ నరసింహారావు టిడిపి నాయకులు కర్నేన గౌరు నాయుడు, కాంగ్రెస్ నాయకులు కొలుకులూరి అర్జున్ రావు తదితరులు వీఆర్వో రామారావు చేసిన సేవలను కొనియాడారు. సభా కార్యక్రమాన్ని విశ్రాంత తాసిల్దార్ వి.సీత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్నేన గౌరు నాయుడు, కర్నేన రోజా రమణి, దేవరపు దొరబాబు, ఎస్ కన్వెన్షన్ అధినేత దేవరపు సురేష్ కుటుంబ సభ్యులు, పాలకొల్లు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం ఎన్ వి సాంబశివరావు -సోమశేఖరి దంపతులు, అల్లం శివన్నారాయణ-భూలక్ష్మి దంపతులు, పాలకొల్లు రూరల్ గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ, కుటుంబ సభ్యులు దేవరపు తేజ రవిశంకర్- చాముండేశ్వరి, ఎరుబండి రమాదేవి- రామకుమార్ తదితరులు పాల్గొన్నారు.సన్మాన గ్రహీత రామారావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున తనకు ఘన సత్కారం ఏర్పాటు చేసినందుకు తహశీల్దార్ కిషోర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధుల నుండి జగ్గంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్.**



జగ్గంపేట ఏప్రిల్ 29: మనంన్యూస్ . కాకినాడ జిల్లా జగ్గంపేట గ్రామంలో కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడ) ఆధ్వర్యంలో జగ్గంపేట కోనేటి వద్ద నుండి గోకవరం రోడ్డులోని డిగ్రీ కాలేజీ వరకు మెయిన్ రోడ్డుకు సెంట్రల్ లైటింగ్, సచివాలయం 2 ఎదురుగా వ్యాయామశాల, జగ్గంపేట శివారు కోనేటి చెరువును చిన్నపిల్లల ఆట స్థలం గాను, వాకింగ్ ట్రాక్ గాను అభివృద్ధి చేయడానికి మంగళవారం కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రామారావు తో కలిసి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ స్థల పరిశీలన చేసి ప్రపోజల్స్ పంపించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, నీలం శ్రీను, బోదిరెడ్ల సుబ్బారావు, మారిశెట్టి రాధా, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, కోడూరి రమేష్, బొడ్డేటి సుమన్, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పీ4 మహా యజ్ఞంలో తొలి అడుగు









- రాష్ట్రంలోనే మొదటిసారిగా ముప్పాళ్లలో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల సాయం
- భవిష్యత్తుకు భరోసాతో పేదలకు తీరనున్న వెతలు
- ఈ నలుగురు మార్గదర్శుల స్ఫూర్తి నాలుగు లక్షల మందికి ఆదర్శం కావాలి
- ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ముప్పాళ్లలో పడిన అడుగులు
- ఆర్థిక చేయూతే కాదు.. పేదరికం నుంచి బయటపడేంత వరకు మార్గనిర్దేశం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

నందిగామ ఏప్రిల్ 29 మనం ప్రతినిధి సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన పీ 4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమంలో మరో గొప్ప ముందడుగు పడింది. రాష్ట్రంలోనే తొలిసారిగా నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. కేవలం ఆర్థిక సహాయం అందించి ఊరుకోవడమే కాదు.. ఓ పేద కుటుంబాన్ని పేదరికం నుంచి పూర్తిగా బయటపడే వరకు, ఆర్థికంగా నిలదొక్కుకొని సమాజంలో సగర్వంగా నిలబడేవరకు, ఆ కుటుంబం కూడా మార్గదర్శిగా ఎదిగేందుకు మార్గదర్శులు భరోసా కల్పించే ఈ బృహత్తర కార్యక్రమంలో తొలిగా నలుగురు మార్గదర్శులు తాము దత్తత తీసుకున్న కుటుంబాలకు సహాయం అందించారు. కలెక్టర్ లక్ష్మీశ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య.. మార్గదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్రక్స్ బయోటెక్ ద్వారా పగడాల నాగరత్నం కుటుంబానికి, సెంటిని బయో ప్రొడక్ట్స్ ద్వారా కొండ్రు వెంకటరావమ్మ కుటుంబాలకు ఆటోలు అందజేశారు. ప్లైవుడ్ కంపెనీ ద్వారా పగడాల నాగరత్నం, కొండ్రు వెంకటరావమ్మ, ఉప్పెల్లి నాగజ్యోతి, బొబ్బా శ్రీలక్ష్మి, పగడాల ప్రియాంక, బోల్నిది శిరీషలకు కుట్టు మిషన్లు అందజేశారు. అంబా కోచ్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా బంగారు కుటుంబ సభ్యులు కె.లక్ష్మయ్య, కె.రమాదేవి దంపతులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. అదేవిధంగా మరో 9 మందికి అవసరమయ్యే మందులతో మెడికల్ కిట్లు అందజేశారు.

### పేదరికం నుంచి పూర్తిగా బయటపడే వరకు చేయిపట్టి నడిపించే మిషన్ పీ4: కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చంద్రునిపై అడుగుపెట్టిన మొదటి వ్యక్తిగా గుర్తింపు సాధించిన సమయంలో నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్.. ఇక్కడ పడింది చిన్న అడుగే కావొచ్చు.. కానీ, మానవాళికి ఇది అతిపెద్ద ముందడుగు అన్నారు. ఈ రోజు ముప్పాళ్లలో నలుగురు మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలు స్వయం సమృద్ధి సాధించేందుకు చేసిన ఈ సహాయపు చిన్న అడుగు పేదల జీవితాల్లో గొప్ప వెలుగు అని, ఈ స్ఫూర్తితో మరో నాలుగు లక్షల మంది మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈలు కూడా ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమం ఒక్కరోజుతో అయిపోయేది కాదని.. ఎన్‌టీఆర్ జిల్లాలోని 96 వేల కుటుంబాలూ అభివృద్ధి చెందే వరకు కొనసాగుతుందని, ఆయా కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానించి, సమాజంలో ఉన్నతంగా ఎదిగే వరకు మార్గదర్శుల ద్వారా సహాయ సహకారాలు అందుతాయన్నారు. సీఎస్ఆర్ మాదిరి కాకుండా పీ4 అనేది ఓ వినూత్న కార్యక్రమమని.. రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ, ప్రపంచంలోనూ ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదాహరణకు బంగారు కుటుంబంలో ఏడో తరగతి చదువుతున్న ఓ అమ్మాయికి డాక్టర్ కావాలనే కోరిక ఉంది. ఆ చిన్నారి డాక్టర్ కలను సాకారం చేసుకునేందుకు ఏ కాలేజీలో చేరాలి? ఏ కోర్సు చేయాలి? శిక్షణ ఎక్కడ తీసుకోవాలి? ఇలా ప్రతి విషయంలోనూ మార్గదర్శి చేయిపట్టి నడిపించే ఓ విశిష్ట కార్యక్రమం పీ4 అని వివరించారు. ఇప్పుడు మార్గదర్శులు అందించే సహాయసహకారాలు ఆసరాగా మరో నాలుగైదేళ్లలో బంగారు కుటుంబాలు కూడా మార్గదర్శులుగా ఎదగాలి.. అదే ఈ మిషన్ లక్ష్యమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మార్గదర్శులు అందించే ప్రతి రూపాయి, ప్రతి సాయం అత్యంత పారదర్శకతతో మార్గదర్శులకు వెళ్తుందని, ఈ రోజు ముప్పాళ్లలో జరిగిన కార్యక్రమమే ఇందుకు నిదర్శనమని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఓ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములవుతున్న మార్గదర్శకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

### గొప్ప విజనరీ మన ముఖ్యమంత్రి: ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

గొప్ప దార్శనికత ఉన్న ముఖ్యమంత్రిగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉందని, మనం రేపటి గురించి ఆలోచిస్తే ఆయన 20 సంవత్సరాల తర్వాత గురించి కూడా ఆలోచిస్తారని నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ముప్పాళ్లలో జరిగిన మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొన్నారని.. బంగారు కుటుంబాలను, మార్గదర్శులను ఒకేవేదికపైకి తీసుకొచ్చారన్నారు. అప్పటి నుంచి నిరంతరం కుటుంబాల స్థితిగతులను తెలుసుకొని మార్గదర్శులతో అనుసంధానించి, వారు ఆర్థికంగా, తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషానిస్తోందన్నారు. కలెక్టర్‌గారి సారథ్యంలో పీ4 కార్యక్రమం ఇలా ముందుకెళ్తుండటం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సాయం అందించే కార్యక్రమం రాష్ట్రంలోనే తొలిసారిగా ముప్పాళ్లలో జరిగినందుకు చాలా ఆనందంగా ఉందని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రికి, జిల్లా అధికార యంత్రాంగానికి, మార్గదర్శులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి ఒక్కరు స్వశక్తితో ఎదగాలి





గాంధీనగర్ ఏప్రిల్ 29 మనం న్యూస్: ప్రతి ఒక్కరు స్వశక్తితో ఎదగాలని నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ అన్నారు.నవజీవన్ బాల భవన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పెజ్జోనిపేట లోని నీతోడు మానసిక వికాసకేంద్రం లో హెచ్ ఐ వి/ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు సూక్ష్మ మరియు మధ్యతరహా వ్యాపారాలు నిర్వహించడానికి అవసరమైన సామాగ్రి పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ మాట్లాడుతూ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు దేశ సామాజిక ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు, మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కూడా ఇవి దోహదం చేస్తాయి అని అన్నారు. నేటికాలంలో మహిళలు వ్యాపార ప్రపంచంలోకి వేగంగా ప్రవేశిస్తున్నారు అని, తక్కువ ఖర్చుతో వ్యాపారం ప్రారంభించి ప్రతి నెలా మంచి లాభాలను సంపాదించుకుంటున్నారని అన్నారు. సృజనాత్మకంగా ఆలోచించి ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని, మీరు వేరేవాళ్లకి సహాయం చేసే స్థాయికి రావాలని అన్నారు అనంతరం నవజీవన్ బాల భవన్ డైరెక్టర్ ఫాదర్ మిల్కియెర్ మాట్లాడుతూ మనలో మనకు ధైర్యం కలిగివుండాలి, మనలో ఉన్న శక్తిని నమ్ముకొని వ్యాపారాన్ని ప్రారంభించాలని, చిన్న చిన్న వ్యాపారాలతో మొదలుపెట్టి పెద్ద పెద్ద వ్యాపారాలు చేస్తున్నారు అని అన్నారు. వ్యాపారం ఇష్టంతో ఎంతో కష్టపడాలని, వ్యాపారాలలో కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుంది అని అన్నారు .నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ అనారోగ్య బాధిత కుటుంబాలకు ప్రతి నెలా పౌష్టికాహారం, ఆరోగ్యంపై అవగాహనా, కుటుంబాలలో ఉన్న బాల బాలికలకు విద్యార్థులకు చదువుకు ఆర్థిక సహాయం చేయడం, సూక్ష్మ మరియు మధ్యతరహా వ్యాపారాలు నిర్వహించడానికి అవసరమైన సామాగ్రి పంపిణి చేయడం, ఈ రకమైన కార్యక్రమాల ద్వారా మేము మీకు తోడుగా వున్నాము అని వారికీ మనో ధైర్యాన్ని కల్పించడం చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో సంతోషంగా జీవించాలని మరియు ఆర్థికంగా ఎదగాలని అన్నారు అనంతరం హెచ్ ఐ వి / ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు సూక్ష్మ మరియు మధ్యతరహా వ్యాపారాలు నిర్వహించడానికి అవసరమైన సామాగ్రి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్స్ ఎస్. కే నజ్మా, విజయరాణి, వెంకటేశ్వరావు, వాలంటీర్స్ హైమావతి, దుర్గా, రాణి, మరియు హెచ్ ఐ వి / ఎయిడ్స్ బాధిత సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు సరియైన విధానంలో అమలు కావడంలేదు

– పేరుపోగు



గాంధీనగర్ ఏప్రిల్ 29 మనం న్యూస్):ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు చేసిన కృషిమరువలేనిదని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ పేర్కొన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సరియైన విధానంలో అమలు కావడంలేదని ఆవేదం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులో లేవంటూ ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ మంగళవారం గాంధీనగర్ ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటికి నిధులు ఇవ్వకుండా, బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి విఘాతం కలిగించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బీసీ ఎస్టీ ఎస్టీల అభివృద్ధి కోసం చేసిన కృషి మరువలేనిది అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందే విధంగా లేకపోవడం విచారకరమన్నారు. కార్పొరేషన్లకు నిధులు విడుదల చేసిన ప్రయోజనం లేకపోవడం బాధాకరమన్నారు. బ్యాంకులతో, డ్వాక్రా గ్రూపులతో, ఎమ్మెల్యేలతో లింకు పెట్టకుండా పూర్వపు పద్ధతిలో పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెరుకూరి కిరణ్, ఎర్రంశెట్టి ప్రసాద్, పూనూరు జార్జి, మల్లాది ప్రసాదరావు, పులపాక ప్రవీణ్, బోరిశెట్టి నీల రెల్లి, భౌరిశెట్టి సుబ్రహ్మణ్యం రెల్లి, పులపాక మాణిక్యం, దూళి శాంతి యాదవ, టి రమాదేవి, చెంచు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ప్రముఖులు తవ్వా పూర్ణ దుర్గావాసు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి





హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 29 మనం న్యూస్ ఆర్య వైశ్య మహాసభ ఇ.సి,మెంబర్, శ్రీ వాసవీ ప్రార్థనా మందిరం మాజీ ప్రెసిడెంట్,దుర్గా వాసు అధినేత తవ్వా పూర్ణ చంద్రరావు విజయవాడ రోడ్ లో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణి కేంద్రాన్ని ఆర్యవైశ్య సంఘం నాయకులు పైడి సుధాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో మంగళవారాలు పెద్దఎత్తున మజ్జిగ పంపిణి కార్యక్రమం చెపడతామని అన్నారు,ఈ కార్యక్రమాన్ని గత 19 సంవత్సరాలుగా నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీఅభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు,చామర్తి రాంబాబు,మిట్టపల్లి తేజ, కంభంపాటి శ్రీనివాసరావు, చామర్తి లోక్ నాథ్,తవ్వా కుటుంబరావు,ఇమ్మిడిశెట్టి ప్రసాద్,పాబోలు బద్రీనాథ్ గుప్తా,నూకల గణేష్,బొమ్మిశెట్టి శ్రీనివాసరావు,వడ్డి విజయ్, నూకల బాలాజీ, రాఘవ మంచం తదితరులు పాల్గొన్నారు. సుమారు వేయి మందికి పైగా మజ్జిగ పంపిణి చేశారు .

## గుడివాడలో భార్యపై హత్యాయత్నం కేసులో విచారణ చేపట్టిన పోలీసులు.



గుడివాడ,ఏప్రిల్ 29, మనం ప్రతినిధి: హాస్పటల్ కు చేరుకొని తీవ్రంగా గాయపడిన భూమిక ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన గుడివాడ డిఎస్పి ధీరజ్ వినిల్. గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భూమిక చెల్లెలు అనుష్క,మరియు కుటుంబ ద్వారా ఘటన వివరాలు అడిగి తెలుసుకున్న డిఎస్పీ ధీరజ్ వినీల్ఇందిరా నగర్ కాలనీలోని ఘటన స్థలానికి వెళ్ళి.... పరిసరాలను పరిశీలించిన డి.ఎస్.పి.మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం 108 వాహనం ద్వారా తీవ్రంగా గాయపడిన భూమిక విజయవాడ తరలింపు.

## గుడివాడలో భార్యను కిరాతకంగా పొడిచిన భర్త...

**భార్య పరిస్థితి విషమం**

**అడ్డొచ్చిన మరదలు పై చేతిపై నరికిన నిందితుడు**



గుడివాడ, ఏప్రిల్ 29,మనం ప్రతినిధి : అనుమానం పెనుభూతమై....భార్యను కిరాతకంగా నరికి చంపేందుకు యత్నించిన దారుణ ఘటన కృష్ణాజిల్లా గుడివాడలో చోటుచేసుకుంది. భర్త విచక్షణ రహితంగా పోడవడంతో తీవ్రంగా గాయపడిన భార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.గుడివాడ ఇందిరాగారి కాలనీలో నివాసముంటున్న మట్టా అశోక్, భూమిక దంపతులకు ఐదేళ్ల క్రితం వివాహం అయింది వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న అశోక్ దురాలవాట్లకు బానిసై, తరచు భార్యను వేధిస్తూ ఉండేవాడు. ఇటీవల జరిగిన గొడవతో పిల్లలు తీసుకొని భార్య భూమిక స్థానికంగానే నివాసం ఉంటున్న తల్లి రాణి ఇంటికి వెళ్ళింది. ఈ క్రమంలో మంగళవారం తన బట్టలు తీసుకునేందుకు చెల్లి అనుష్కతో కలిసి ఇంటికి వెళ్ళిన భూమికపై భర్త అశోక్ కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి, ముఖంపై, పొట్టలో పొడిచేశాడు. అడ్డుకుబోయిన చెల్లి అనుష్క పై కూడా దాడి చేయడంతో చేతికి తీవ్ర గాయం అయింది. గాయపడిన ఇరువురిని హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. భూమిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించారు. దురాలవాట్లకు బానిసై తరచూ కుమార్తె భూమికను అల్లుడు కొడుతూ ఉంటాడని తల్లి రాణి కన్నీటి పర్యంతమైంది. కేసు నమోదు చేసిన గుడివాడ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పరారీ లో ఉన్న అశోక్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

## 8వ వార్డులో 15 లక్షలతో రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభం.



పాలకొల్లు, ఏప్రిల్ 29,మనం ప్రతినిధి పాలకొల్లు పట్టణ 8 వ వా7ర్డు బంగారు వారి చెరువు గట్టు ప్రాంతంలో మంత్రి రామానాయుడు మంజూరు చేసిన రూ 15 లక్షలతో వేర్వేరు రెండు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను కూటమి నాయకులు ప్రారంభించారు. 100 కెవి సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుతో విద్యుత్ సమస్యలు తీరాయి. దీర్ఘకాలికంగా ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్ లో వోల్టేజీ సమస్యతో అవస్థలు అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితిని గత వైసిపి ప్రభుత్వం లో ఆ పార్టీ నాయకులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి రామానాయుడు దృష్టికి ఆయన స్పందించి విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలోకర్నేని గౌరీ నాయుడు, కర్నేని రోజారమణి, కోరుకొండ సుబ్బారావు, రాచపూడి సత్యనారాయణ, కోరుకొండ సంతోషి, మద్య మహాలక్ష్మి, గోదాని శిరీష, ధనలక్ష్మి, వరలక్ష్మి, రమాదేవి, కు నపల్లి కృష్ణ, సోమిశెట్టి మణికంఠ, గండేటి వెంకటేశ్వరరావు, జక్కంపూడి కుమార్, విన్నూ కోట గోపి, తుల రామలింగేశ్వరరావు, బిట్ట లక్ష్మీనారాయణ మృత్యుంజయుడు, ధనాన్ని ప్రకాష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు పేదలకు వరం

**ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు.**





పోడూరు ఏప్రియల్ 29 మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు పేదలకు వరం అని పోడూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు తెలియజేశారు. మంగళవారం పోడూరు మండలం మినిమిచిలిపాడు గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉపాధి హామీ కూలీలు, మేట్ లకు ప్రభుత్వ భీమా పథకాలు, అయినటువంటి సురక్ష భీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాల గురించి వివరించి వాటి యొక్క ఉపయోగాలను, తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలను 2015లోనే మొదలు పెట్టినప్పటికీ చాలామంది ప్రజలకు అవగాహన లేక దీనివల్ల లబ్ది పొందలేకపోతున్నారని, ఈ మూడు పథకాలు పేదలకు వరమని అన్నారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు వయసు కలిగిన వ్యక్తులు కేవలం 436 రూపాయలు చెల్లించి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో జాయిన్ అయితే వారికి ఏదైనా కారణం చేత అకాల మరణం సంభవిస్తే రెండు లక్షల రూపాయలు బీమా సొమ్ము నామినీ కి అందజేయబడుతుందని, అదే రకంగా 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలు లోపు వయసు కలిగిన వ్యక్తులు 20 రూపాయల చెల్లించి సురక్ష బీమా యోజన పథకంలో చేరడం ద్వారా ఏదైనా ప్రమాదం చేత మరణం గానీ అంగవైకల్యం గాని జరిగితే రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా పొందగలుగుతారని తెలియజేశారు. తద్వారా పేద కుటుంబాలకు ఆ సొమ్ము ఆసరాగా ఉపయోగపడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ బీమా పథకాలను ఉపయోగించుకుని లబ్ధి పొందాలని తెలియజేశారు.తగనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ ఏసు బాబు మాట్లాడుతూ ఈ పథకంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఉపాధి హామీ కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా యానిమేటర్ కొదాటి వెంకటలక్ష్మి, ఉపాధి మేస్త్రిలు గొల్ల అచ్చుతాంబ వేమవరపు లక్ష్మి శాంతకుమారి వేమవరపు వరలక్ష్మి , బొల్లా మంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## క్వాలిటీ వాల్ కొత్త ఐస్ క్రీమ్ బ్రాండ్, డెయిరీ ఫ్యాక్టరీ ప్రారంభం




గాంధీనగర్ ఏప్రిల్ 29 మనం న్యూస్: ప్రముఖ లెగసీ బ్రాండ్ క్వాలిటీ వాల్ ది డైరీ ఫ్యాక్టరీని ప్రారంభించింది. ఈ సందర్భంగా హుల్ ఐస్ క్రీమ్ బిజినెస్ హెడ్ టోలోయ్ తన్రిదాగ్లీ మాట్లాడుతూ,ఇది ఇంట్లో ఐస్ క్రీం అనుభవాన్ని పెంచడానికి నెమ్మదిగా కోరిన ఐస్ క్రీముల శ్రేణి అన్నారు. పాడి ఫ్యాక్టరీ అనేది నిజమైన పాడితో తయారు చేసిన ఐస్ క్రీమ్‌ల యొక్క అల్ట్రా క్రీమీ లైన్ అని, వనిల్లా, బటర్‌స్కోచ్, మామిడి, చాక్లెట్ అనే నాలుగు ప్రసిద్ధ వేరియంట్‌లలో లభిస్తుందన్నారు. సమీప దుకాణాలు, శీఘ్ర వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఎప్పుడైనా ఆస్వాదించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. క్వాలిటీ వాల్‌తరతరాలుగా, హస్తకళా ఐస్ క్రీం యొక్క గ్యాస్ట్రోనమిక్ ఆనందాల పట్ల ప్రజలు ఆకర్షితులయ్యారని, శిల్పకళా నైపుణ్యం అసాధారణమైన రుచుల సింఫొనీతో, పాడి కర్మాగారం నెమ్మదిగా చర్నింగ్ యొక్క పాండిత్యాన్ని జరుపుకుంటుందన్నారు. తాజా పాలతో చిన్న బ్యాచ్‌లతో తయారు చేయబడిన 100 శాతం ఐస్ క్రీం యొక్క చలికాలంలో క్రీము రేఖలోకి, ఔత్సాహికులు ఇప్పుడు హౌస్ ఆఫ్ క్వాలిటీ వాల్ నుండి టైంలెస్ డెజర్ట్ యొక్క ఆనందం లో ఆనందించవచ్చు అన్నారు. ప్రియమైన క్లాసిక్ ఫ్లేవర్ ప్రొఫైల్‌లతో ప్రారంభించి, ఇంటికి సమీపంలో ఉన్న క్వాలిటీ వాల్ యొక్క రిఫ్రిజిరేటర్‌లో పాడి కర్మాగారం దేశవ్యాప్తంగా లభిస్తుందని చెప్పారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో రామానుజాళ్వార్ తిరునక్షత్రం

**స్వామి వారిని దర్శించుకొన్న అడిషనల్ ఎస్పీ ప్రసాద్.**





ఆత్రేయపురం ఏప్రిల్ 29 మనం న్యూస్. కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం నుండి రామానుజాళ్వార్ తిరునక్షత్రం ప్రారంభమై మే నెల 2వ తారీఖు వరకు జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రదరరావు తెలిపారు. సోమవారం స్వామి వారిని అమలాపురం అడిషినల్ ఎస్పీ ఎ.వి.ఆర్. పి. బి ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొన్నారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదాశీర్వచనం చేసి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## ఘనంగా అంతర్జాతీయ ఎక్స్టెన్షన్ ఉపన్యాసం



రాజమహేంద్రవరం, మనం న్యూస్, ఏప్రియల్ 29 :రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం పాలిత),వాణిజ్య మరియు నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో "ఈ–కామర్స్ మరియు డిజిటల్ ఎకానమీలో కృత్రిమ మేధస్సు భవిష్యత్తు" పై అంతర్జాతీయ ఎక్స్టెన్షన్ ఉపన్యాసం మంగళవారం ఘనంగా విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్యామ్యుయేల్ గల్లా, సీనియర్ రీజినల్ డైరెక్టర్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ టెక్నాలజీ ఎవాంజలిస్ట్, ఫ్రాంక్‌ఫుర్ట్, జర్మనీ ముఖ్య వక్తగా హాజరై, ఎ. ఐ.భవిష్యత్తు, ఈ–కామర్స్ మరియు డిజిటల్ ఎకానమీపై విలువైన సమాచారాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు చైర్మన్ డా. రామచంద్ర ఆర్.కె. కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. రామమూర్తి ఈ–కామర్స్ ప్రాముఖ్యతను గుర్తు చేశారు. డా. పి.వి.వి. సత్యనారాయణ (కోఆర్డినేటర్), డా. ఎ.ఎ. అన్నపూర్ణ (%×ూాజ% కోఆర్డినేటర్), డా. బి. ప్రతిమ (కన్వీనర్) తమ విలువైన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని డా. పి. సునంద, వి రమేష్ కృష్ణ, బి సుజాత, డి బి శంకర్ రెడ్డి మరియు వాణిజ్య మరియు నిర్వహణ విభాగంలోని అందరు అధ్యాపకుల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 125 మందికిపైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం వల్ల ఈ కార్యక్రమం ఘన విజయంగా నిలిచింది.

## రాయలం కోడు త్రవ్వకం పనులను పరిశీలించిన కూటమి నాయకులు....



పాలకొల్లు, ఏప్రిల్ 29,మనం ప్రతినిధి :యలమంచిలి మండలం కాజ గ్రామంలో రాయలం కోడు డ్రైన్ త్రవ్వకం పనులను కూటమి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పాలకొల్లు మండల టిడిపి అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పి. రాంబద్రం రాజు లు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు ఆదేశాలతో పాలకొల్లు నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో పంట కాలువలు , మురుగు డ్రైన్లలో పెద్ద ఎత్తున ప్రక్షాళన పనులు జరుగుతున్నాయని, కాలువల వెంబడి గ్రావెల్ రహదారినిర్మానాలు జరుగుతున్నాయని తెలిపారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రైతులను, వ్యవసాయాన్ని, కాలువలను పట్టించుకోలేదని రైతాంగమంతా నష్టాలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, మన ఎమ్మెల్యే రామానాయుడుకు కీలకమైన జల వనరుల శాఖ కేటాయించడం మన నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. ప్రజల కోసం అహర్నిశలు పనిచేసే రామానాయుడుకు రైతాంగమంతా రుణపడి అండగా ఉండాలని భాస్కర్, రాంబద్ర రాజులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాత రత్నం రాజు, ఇంటి శ్రీరాములు, పాముల రజిని, సాగ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## ముమ్మరం గా డ్రైనేజీ, పనులు



కాట్రేనికోన ఏప్రిల్ 29 న మనం న్యూస్ స్వయంగా ఏప్రిల్ పర్యవేక్షణ చేస్తున్న సర్పంచ్ సుధాకర్ కాట్రేనికోన 29 మనం : కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని హై స్కూల్ రోడ్డు నుండి మెయిన్ రోడ్డు గుండా ఓల్డ్ అయినా పురం డ్రైన్ లో దిగవలసిన మురుగునీరు డ్రైన్ మధ్యలో పూడిక తో ముసుకు పోవడంతో నీరు దిగక ప్రజలు ఇబ్బంది పడుతుండటం తో సర్పంచ్ సుధాకర్ ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి జే వి వి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం డ్రైనేజీ పనులు చేశారు. జే సి బి సాయం తో మనుషులు తో పూడిక తొలగించారు. బ్రహ్మన్న చెరువు గ్రామం లో తాగు నీటి మరమ్మత్తు పనులు ముమ్మరం గా జరుగుతున్నాయి. పనులను సర్పంచ్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, అర్ డబ్లు ఎస్ ఈ సుబ్రహ్మణ్యం స్వయంగా పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఉన్నారు

# మే 2వ తేదీన జరుగబోయే ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి







**ఇంచార్జీ మంత్రి నాదెండ్ల మనోహర్**

ఏలూరు ఏప్రిల్ 29 మనం బ్యూరో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్నిర్మానం కోసం శంకుస్థాపన చేయడానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. ఏలూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా నాయకులతో మంగళవారం మోదీ పర్యటన నిమిత్తం సభను విజయవంతం చేయాలని దిశా నిర్దేశించారు. అనంతరం రెవెన్యూ గెస్ట్ హౌస్ లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఆనాడు మన రాష్ట్రానికి అమరావతి ని రాజధానిగా రూపొందించాలని ఆ ప్రాంత రైతులు పెద్ద మనసుతో 34 వేల ఎకరాలను స్వచ్ఛందంగా అందించారన్నారు. రాజధాని పనులకు రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ శంఖుస్థాపన చేసి, రాజధాని పనులు ప్రారంభవుతుండగా, గత ప్రభుత్వం సదరు పనులను నిలిపివేసి, 3 రాజధానుల అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చిందన్నారు. దీనిని ప్రజలెవరూ నమ్మలేదని, భూములు ఇచ్చిన రైతులు ఎంతో సహనంతో ఉద్యమాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని అమరావతి పనులు మళ్ళీ చేపట్టారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధానమంత్రి 10 వేల కోట్ల రూపాయలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల పిలుపు మేరకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులను ప్రారంభించేందుకు మే, 2వ తేదీన అమరావతికి విచ్చేస్తున్నారని, వారిని ఘనంగా స్వాగతించాలని, ఏలూరు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలనీ మంత్రి కోరారు. చక్కని రాజధాని ఉన్నప్పుడే రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా బస్సులను ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. 5 కోట్ల గోనెసంచులను రైతుల కోసం సిద్ధంగా ఉంచాం- మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. గతంలో ఎకరాకు 30 నుండి 32 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో 64 నుండి 70 బస్తాల దిగుబడి వస్తున్నదని, ఇది మంచి పరిణామమన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్లో 10 వేల కోట్ల రూపాయలకు పైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటలలోగా రైతుల ఖాతాలో సొమ్ము జమచేసి ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

# బాలామృతంలో మరిన్ని పోషకాలు..

**అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో శ్రీకర్.**



ఆలమూరు ఏప్రిల్ 29 మనం న్యూస్. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే అనుబంధ పోషకాహారం మెనూలో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారులు నిర్ణయించారు. మరిన్ని పోషకాలతో అందించేందుకు కసరత్తు ప్రారంభించారు. ముందుగా బాలామృతంలో మార్పులు చేస్తున్నారు. బాలామృతంలో పలు రకాల పోషకాలు జోడించి జూనియర్ బాలమృతాన్ని ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. మార్పులు చేసిన జూనియర్ బాలామృతాన్ని పైలట్ ప్రాజెక్టుగా పరిగణిస్తూ అంగన్వాడి కేంద్రాల్లోకి అమల్లోకి తెచ్చారు. దీనిలో భాగంగా ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో మంగళవారం కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్ పలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. గ్రామంలో ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎంపిక చేసిన 184వ కోడ్ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో అక్షయపాత్రలో భాగంగా పలు పోషకాలతో కూడిన జూనియర్ బాలామృతాన్ని చంటి బిడ్డ తల్లులకు పరిచయం చేస్తూ అందజేశారు. దీనిలో మార్పులు, చేర్పులపై నెలరోజులపాటు చిన్నారులు, తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి జిల్లా వ్యాప్తంగా అమలుపై ముందుకు వెళ్ళనున్నామన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల్లో చంటి బిడ్డ తల్లులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పౌష్టికాహారం, ప్రత్యేక వసతులు, ఆట వస్తువులు, విద్యా బోధన, ఆహారభద్రతలు వంటి వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే చిన్నారులను మెచ్చుకుంటూ చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ గజలక్ష్మి, సూపర్వైజర్ నాగలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, చంటి బిడ్డ తల్లులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు....





**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్.**

విజయవాడ ఏప్రిల్ 29 మనం ప్రతినిధి ప్రధాని పర్యటనకు పటిష్ట ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, పర్యటన విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు, ల్కైజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రానున్న దృష్ట్యా అందరి భాగస్వామ్యంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్యాబినేట్ సబ్ కమీటి ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించి దశ దిశ నిర్ధేశిస్తున్నారన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రాజధాని లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో సభా వేదికకు జిల్లా నుండి బస్సు సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్య వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకురావాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి బయలు దేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి సుమారు లక్ష మంది కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో త్రాగునీరు, ఆహారం, తదితర అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏర్పాట్ల సమన్వాయానికి ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అధికారలు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమిష్టి భాగస్వామ్యంతో గౌరవ ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యటనకు జిల్లా నుండి చేసిన ఏర్పాట్లను మంత్రికి వివరించారు. జిల్లా నుంచి ప్రధాన కార్యక్రమ వేదికకు చేరుకునేందుకు ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేసిన బస్సులు, ప్రతి బస్సుకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు, ప్రజలకు కల్పించిన సౌకర్యాలు, వైద్య శిభిరాలు, తదితరల అంశాల మొబల్కైజేషన్ ప్రణాళికను ఇన్‌చార్జ్ మంత్రికి వివరించారు. సమన్వయ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్. ఎం. ధ్యానచంద్ర, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డివో కె. చ్కైతన్య, తదితరులు ఉన్నారు.